జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం | 17 | ఆగస్టు | 2025 | పేజీలు: 13



## మహిళా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

### నవాపేట్‌లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి



వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 16(ప్రజా జ్యోతి): మహిళాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం చించల్ పేట్ గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య లతో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. వికారాబాద్ జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం నవాబు పేట్ మండలంలోని చించల్ పేట్ గ్రామంలో రూ.15 లక్షలతో అంగన్వాడి భవనం, రూ.20 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్, రూ.20 లక్షలతో ..మిగతా 2లో



### టిబి వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరు

## బాధ్యత తీసుకోవాలి

### వికారాబాద్ జిల్లాను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలి

### టిబి చెస్ట్ డిసీజెస్ కాన్ఫరెన్స్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు **16(ప్రజా జ్యోతి):** సి బి వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. శనివారం ట్యూబర్ క్యూలోసిస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆద్వర్యంలో అనంతగిరి హిల్స్ హరిత రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన మూడవ తెలంగాణ ట్యూబర్ క్యూలోసిస్ ఆండ్ చెస్ట్ డిసిసెస్ ..మిగతా 2లో





## వృద్ధులు, వికలాంగుల ఆసరాకు ఆటంకాలు ఎందుకు?

### అధికారంలోకి వస్తే ఇస్తామన్న పెన్షన్ తక్షణమే అమలు చేయాలి

### నిరంతరం పేదల సంక్షేమం కోసమె ఎమ్మార్పీఎస్ పోరాటం

### వచ్చే నెల 3న మహాగర్జన

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



తాండూరు ఆగస్టు 16ప్రజా జ్యోతి: గత ఎన్నికలలో వృద్ధులు, వికలాంగులు ఒంటరి మహిళలకు పెంచుతామన్న ఆసరా పెన్షలను ఎందుకు పెంచడం లేదని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం రోజు తాండూరు పట్టణంలోని గగ్రాని ఫంక్షన్ హాల్ నందు తాండూరు నియోజకవర్గం వికలాంగులు, వృద్ధులు ..మిగతా 2లో

## తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### విఐపి విరామ సమయంలో వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకునే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, ఆగష్టు 16 (ప్రజా జ్యోతి): తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వేడుకున్నారు.

శనివారం తిరుమల తిరుపతి దేవస్థానంలో విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్యేకు దేవస్థానం వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు తెలుగు ..మిగతా 2లో

## వృద్ధులు, వికలాంగుల ఆసరాకు ఆటంకాలు ఎందుకు?



మొదటి పేజీ తరువాయి...

ఒంటరి మహిళలతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశ వేదిక పైన వయస్సు, హోదా ఇవేవీ లేవన్నట్లు వికలాంగులు,వృద్ధులు, వివిధ రకాల అంగవైకల్యం కలిగిన వారు ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సర్కార్ తో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. పేదల కోసం ఆరోగ్య శ్రీ పథకం అమలుతో పాటు రేషన్ కోటా పెంచడం, వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్ అమలు చేయడానికి ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే వృద్ధులు ఒంటరి మహిళలకు రూ 4000, వికలాంగులకు రూ 6000 పెన్షన్ పెంచుతామని 20 నెలలు గడిచిన ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. వచ్చేనెల సెప్టెంబర్ 3న హైదరాబాద్ లో నిర్వహించే మహా గర్జన సదస్సుకు వృద్ధులు, వికలాంగులు, మానసిక వికలాంగులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, సీనియర్ నాయకుడు పెద్దోళ్ల ఆనంద్ కుమార్, ఎం ఎస్ పి జిల్లా ఉప అధ్యక్షులు జిన్నుర్తి నర్సింలు మాదిగ, మంబాపూర్ సుందర్ రాజ్,బి.కృష్ణ మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షుడు మెట్లి సూర్య ప్రకాష్ మాదిగ, యాలాల్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ, పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమ శంకర్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు చందు, , రాజు, గజ్జలప్ప, బలరామ్ మాదిగ, రవి కుమార్, అనిల్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, పరుశు రాం మాదిగ, స్వామిదాస్ మాదిగ, జగదీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రాలలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండే విధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నిరంతరం ఉండాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతోనే ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఇకపై కూడా వర్షాలు సమృద్ధిగా పడి పంటలు మంచిగా పండి రైతులు ప్రజలు సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో తులతూగే విధంగా స్వామివారు దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు.

# టిబి వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

కాన్ఫరెన్స్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర గవర్నర్ వికారాబాద్ జిల్లా అనంతగిరి రిసార్ట్ కు చేరుకున్నందున రాష్ట్ర తెలంగాణా సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా తెలంగాణా రాష్ట్ర గవర్నర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ.. టి బి వ్యాధి నివారణ కోసము ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోని,టిబి రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. టి బి వ్యాధి నివారణ కోసము చాల రకాల మందులు వచ్చాయన్నారు. వికారాబాద్ కి హవా లక్ష మరీ జోం కి దవా అని అన్నారు. రాజకీయ నాయకులు, కవులు, పద్మ శ్రీ అవార్డు పొందిన వారు, రచయిత లు అందరిని టి బి నిర్మూలనలో బాగస్వామ్యం చేయాలన్నారు. సబ్ కా వికాస్- సబ్ కా ప్రయాస్,టి బి నిర్మూలనలో అందరు కష్ట పడితేనే అందరు ఆరోగ్యంగా ఉంటారని రాష్ట్రానికి, దేశానికి అన్ని జిల్లాల కంటే వికారాబాద్ జిల్లా ను రోల్ మాడల్ గా తీర్చి దిద్దాలని , ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలంగాణా టి బి చెస్ట్ డిసీసేస్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఆదేశించారు. అందరికి టి బి లక్షణాల గురించి అవగాహనా కలిపించడం ద్వార త్వరగా టిబి ని నిర్మూలించవచ్చాన్నారు. టి బి ముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత గా



వ్యవహరించాలన్నారు. వికారాబాద్ జిల్లా కు స్పీకర్, ఏం పి ఉండటం జిల్లా అదృష్టమన్నారు. టిబి నిర్మూలనలో జిల్లాను ఆదర్శంగానిలపాలని తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టి బి జిల్లా అధికారులైన డాక్టర్ మల్లికార్జున ( మహబూబ్ నగర్) డాక్టర్ రాజు (జోగులాంబ గద్వాల్) , డాక్టర్ సుమలత (ఆదిలాబాద్) డాక్టర్ పుల్లా రెడ్డి లకు ప్రశంశా పత్రాలు, గోల్డ్ మెడల్ ,మేమొంటో లు అందజేశారు. మూడవ తెలంగాణ ట్యూబర్ క్యూలోసిస్ అండ్ చెస్ట్ డిసిసెస్ కాన్ఫరెన్స్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ , చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు ఆ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిషోర్ ఐ ఎ ఎస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, టి బి అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ సుదీర్ ప్రసాద్,దీన దయాళ్ బాగ్ ,డాక్టర్ నరేందర్, బాల చందర్ ,డాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు

# మహిళా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

మొదటి పేజీ తరువాయి...

పశు వైద్య ఉపకేంద్ర భవనం, రూ.20 లక్షలతో డ్వాక్రా భవనం, రూ.30లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం, రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనాలను అతిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పంచాయత్ రా శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమం చేపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఆమె అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వం దోహదం చేస్తుందన్నారు. మహిళలందరిని సంఘాల్లో చేర్పించాలని, సంఘాల్లో ఉన్నవారికి రుణాలు పొందే అవకాశం ఉంటుందని, ఇప్పటికే మహిళా సంఘాలకు 26 వేల కోట్ల అప్పులు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. 800 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు. మహిళా సంఘాల్లో ఉన్న మహిళలు రుణాలు పొంది మరణించినట్లయితే 2 లక్షల లోన్ బీమా చేయించడం జరుగుతుందని ఆమె తెలిపారు.



మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తున్నాయని ఆమె అన్నారు. 15 సంవత్సరాల వారికి మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పించడం జరుగుతుందని అదేవిధంగా 60 సంవత్సరాలు దాటిన మహిళలకు కూడా సంఘాల్లో చోటు కల్పించడం జరుగుతుందని ఆమె అన్నారు. 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి పేదవాడు సన్న బియ్యంతో భోజనం చేయాలన్న సదుద్దేశంతో సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా రైతులను సన్న వడ్లు పండించేందుకు ప్రోత్సహిస్తూ క్వింటాల్ కు అదనంగా 500 రూపాయల బోనస్ ను ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఆరోగ్యశ్రీ కింద వైద్యానికి 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందని ఆమె అన్నారు. ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... చించలపేట గ్రామంలో పెద్ద మొత్తంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. శాఖ పరమైన ప్రజలకు సేవ చేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని ఆయన అన్నారు. గ్రామాల కనీస అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వ నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, డిఆర్డిఎ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిటిడబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రాజరత్నం, పశుసంవర్ధక శాఖ అధికారి సదానందం, డిడబ్ల్యుఓ కృష్ణ వేణి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇఇ ఉమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి లు ఉన్నారు.

# ఇంద్రనగర్ (కోడిఫారం)లో వీధి కుక్కల బెడద

**ఒకే రోజు నలుగురికి కాట్లు వేసిన కుక్కలు**

**గుంపులు గుంపులుగా ప్రజల మీదకు విరుచుకుపడుతున్న వైనం**

**ఇళ్ళ నుండి బయటకు రావాలంటే కాలనీవాసులు భయపడుతున్నారు**







**బషీరాబాద్ ఆగష్టు 16 ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో కుక్కల బెడద వీడటం లేదు గతంలో కుక్కల దాడి ఘటనలో మరణించిన ఘటనాలు చాలా ఉన్నాయి, తాజాగా వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో కుక్కల బెడద విపరీతంగా ఉంది స్థానికులు తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ముఖ్యంగా ఇంద్ర నగర్ ( కోడిఫారం ) లో కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి శనివారం రోజు ఇద్దరు చిన్నారులు నరేష్ వయసు 8, విక్రాంత్ నాలుగు సంవత్సరాలు,యువతి ఆసియా బేగం 22 సంవత్సరాలు, చెంప, చేయలపైన, తొడకు, వీపులో వీరికి వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయాలయ్యాయి వీరిని ఆస్పత్రికి తీసుకు వెళ్లడం జరిగింది కర్ణాటక మహిళ కాలనీ నుండి వెళుతుంటే వీధి కుక్క దాడి చేయడం జరిగింది ,చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నాయి సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో మండల కేంద్రంలోని రోడ్లపైకి వెళ్లా లంటే గుంపులు గుంపులు కుక్కలను చూసి ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు.స్పెషల్ అధికారి,గ్రామ పంచాయతీ కార్యదర్శిలు పట్టించుకువడంలేదని స్థానిక ప్రజలు, కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల నుండి బయటికి రావాలంటే కాలనీవాసులు భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీధి కుక్కలు బెడదల నుంచి రక్షించాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

## వికారబాద్ పంచాయితీ రాజ్ ఉత్తమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ఉమేష్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు16( ప్రజా జ్యోతి):**
వికారాబాద్ జిల్లా పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉమేష్ కుమార్ స్పీకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమక్షంలో రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. వికారాబాద్ జిల్లా పంచాయతీ రాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలో ఇఇగా విధులు నిర్వహిస్తున్న ఉమేష్ కుమార్ ఉత్తమ సేవలు అందించిన సందర్భంగా ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి వికారాబాద్ పిఆర్ సర్కిల్ ఎస్ఇ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లేదు

**వినతి పత్రం ఈయడానికి వెళ్తే అరెస్టు చేస్తారా**

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి ఆగస్టు 16(ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రం లేకుండా పోయిందని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం, నవాబుపేటలి మండల పరిధిలోని చించల్ పేట్ గ్రామంలో పర్యటించిన మంత్రి సీతక్క కి నవాబుపేట్ మండలంలోని ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా వినతి పత్రం అందజేయడానికి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చెయ్యటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వేచ్ఛ, స్వాతంత్రం, ప్రజాస్వామ్య విలువలు లేకుండా పోయాయని ఈ ప్రభుత్వ తీరును చూసి ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు సిగ్గుతో తలదించుకుంటున్నారని అన్నారు.

రాష్ట్రంలో రాజ్యాంగం అమలులో లేదని, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఇబ్బంది పెడుతున్నారని ఎక్కడ చూసిన పోలీసుల దౌర్జన్యం పెరిగి పోయిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటానికి రాష్ట్రంలో కేసిఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

## వీరాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ వెంకటేష్ మహారాజ్



**బషీరాబాద్ ఆగస్టు16 ప్రజాజ్యోతి**
తాండూర్ నియోజకవర్గంలో పెద్దముల్ మండల పెద్దేముల్ తండా లో పెద్దముల్ మండల్ మాజీ జడ్పీటీసీ ధార సింగ్ నూతన వీరంజనేయా స్వామి దేవాలయం నిర్మణం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ వెంకటేష్ మహారాజ్ ప్రత్యేక పూజలో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు, ఈ సందర్భంలో వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నరేష్ చౌహన్, దన్సింగ్, అంబన్న, రవి, పూజారులు తదిరారులు పాల్గొన్నారు .

## శ్రీకృష్ణ జన్మాష్టమి గోపిక వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారి కశ్వీ



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 16(ప్రజా జ్యోతి):**
శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సాకేత్ నగర్ లో నివాసం ఉండే సి.సతీష్ కుమార్ తన మనమరాలు చిన్నారి కశ్వీ ని గోపిక వేషధారణలో కుటుంబ సభ్యులు అందంగా అలంకరించి శ్రోతలకు, దృశ్యకారులకు కనువిందుగా చేశారు. కశ్వీ ని అంగ రంగ వైభవంగా అలంకరించి కుటుంబ సభ్యులందరూ ఆనంద పరవశులయ్యారు. చుట్టుపక్కల ఇండ్లవారు చిన్నారి కశ్వీ ని చూసి పరవశించి శుభాశీస్సులు అందజేశారు. తాతయ్య, సి.సతీష్ కుమార్, నాయనమ్మ సి.రంజన, తన మనవరాలికి దిన దిన ప్రవర్ధమానమై శోభాయమానమై వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందజేశారు.

## మండల కేంద్రంలో వానరసి భీమయ్యకు పుట్టినరోజు వేడుకలు



**చౌడపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 16 :**
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో ని బేడ బుడగ హక్కుల పోరాట సమితి మండల గౌరవ అధ్యక్షులు వానరసి భీమయ్యకు ఘనంగా జన్మదిన వేడుకలు చౌడాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్ ఈ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సత్యం,దండు బుచ్చయ్య, నర్సింలు,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్,రాజు,యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నరేష్,సంపత్,దాసరి రామకృష్ణ,రమేష్, నర్సింలు,రమేష్ ,రవి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ వివేకవాణి పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు,

**శ్రీకృష్ణ,గోపిక వేషధారణలతో విద్యార్థుల సందడి,**



**ధారూర్ ఆగస్ట్ 16(ప్రజా జ్యోతి )**
ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలోని శ్రీ వివేకవాణి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికవేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు అగ్గానూరి నర్సిములు ఉపాధ్యాయులు అగ్గనూరి భారతి,బి,రమ్యశ్రీ,ఆర్ పార్వతి,డి,సరిత,వగ్గని శ్రీశైలం,గ్రామ యువకులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**మోమిన్ పేట్ ఆగస్టు 16 ప్రజా జ్యోతి** మోమిన్ పేట్ మండలం లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపు కున్నారు . అన్న చెల్లెళ్ళు అక్క తమ్ముళ్ళ మధ్య ప్రేమకు నమ్మకానికి ప్రతీక అయినటువంటి రక్షాబంధన్ సందర్భంగా తమ సోదరుడికి రాఖీ కట్టిన చిన్నారులు తన సోదరుడికి రాఖీ కట్టిన చెల్లెలు. రక్షాబంధన్ పండుగను ఆడబిడ్డలు ఐదురోజులు పాటు జరుపుకుంటారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**మోమిన్ పెట్ ఆగస్టు 16 ప్రజా జ్యోతి** మోమిన్ పేట్ మండల్ టేకులపల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు శనివారం టేకులపల్లి గ్రామంలో హరే రామ హరే కృష్ణ నామస్మరణతో మారం రోగిని భక్తులు చిన్నారి విద్యార్థులను విద్యార్థులని వేషధారణతో రాధాకృష్ణ లారా అందుకు వేషధారణ తయారైన విద్యార్థులు ప్రజలను ఆకట్టుకున్నాయి భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించి భోజనాలు కోలాటం చెక్కభజన చేస్తూ రాధాకృష్ణన్ ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు స్కాలర్ షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నత విద్యాసంస్థలు**

**కొత్తగూడెం ఎమ్మెల్యేని కలిసిన విద్యార్థి సంఘం నాయకుడు శ్రీనివాస్**



**తాండూర్ ఆగస్టు 16 ప్రజా జ్యోతి :-**
విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. శనివారం రోజు తాండూర్ పట్టణంలోని సమ్మర్ ఫంక్షనాల్లో జరిగిన సిపిఐ జిల్లా మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు కొత్త గూడెం ఎమ్మెల్యే సాంబశివుడు కలిసి విద్యార్థుల స్కాలర్షిప్ పిజి రియంబర్స్మెంట్ విడుదల చేయడం కోసం విన్నవించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు విడుదల చేయడం కోసం ప్రభుత్వంతో చర్చలు జరిపి సమస్యను పరిష్కారమయ్యే విధంగా చూడవలసిందిగా కోరారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు సకాలంలో అందకపోవడంతో విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతుందని చెప్పారు. ఇప్పటికే ఎంతోమంది విద్యార్థులు పైచదువుల కోసం రకరకాల పోటీ పరీక్షలు రాసినటువంటి విద్యార్థులకు కళాశాలకు ఫీజు చెల్లించకపోవడంతో సర్టిఫికెట్స్ ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. ఎంతో మంది పేద ,మధ్యతరగతి, బడుగు ,బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్య పోటీ పరీక్షలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 800 కోట్ల రూపాయల ఫీజు నెంబర్స్మెంటు, స్కాలర్షిప్ బకాయిలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ మీదనే ఆధారపడి పనిచేస్తున్న కొన్ని డిగ్రీ కళాశాలలు జిల్లాలో ఇప్పటికే మూత వేసిన పరిస్థితి కనబడుతుందని చెప్పారు.

మా విన్నపని మన్నించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,

స్కాలర్షిప్ నిధులను విడుదల చేసే విధంగా కృషి చేయాలని విన్నవించినట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకురాలు విజయలక్ష్మి పండిత్, పార్టీ ప్రతినిధులు, పలువురు విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు ఉన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటా

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదే శివ చౌదరి**




**కూకట్ పల్లి, ఆగస్ట్ 16 (ప్రజా జ్యోతి) :**
ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడు ముందుండి తన వంతు కృషిగా పని చేస్తానని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాద శివ చౌదరి అన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నాళాలు ఉప్పొంగి నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్, శిల్ప లేఅవుట్ ప్రజల ఇబ్బందులను గుర్తించి గుర్తించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాధ శివ చౌదరి తక్షణమే స్పందించి జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులను సంప్రదించి సమస్య పరిష్కారం అయ్యేలాగా కృషి చేశారు. 10 నిమిషాల్లోనే సమస్యను పరిష్కరించిన జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులు, సిబ్బందికి శివ చౌదరి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**దోమ ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని గుండాల్ గ్రామానికి చెందిన కురువ మొగులయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 60 వేల రూపాయల చెక్కును గుండాల్ గ్రామానికి చెందిన పరిగి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు, కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దోమ దస్తయ్య,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కురువతుప్పల రాములు,యూత్ కాంగ్రెస్ కురువ సంఘం అధ్యక్షులు దాసరిగుట్ట శీను,ఈడిగీ మల్లేశం, మాజీ వార్డు మెంబర్ చెన్నయ్య,మాజీ వార్డ్ మెంబర్ కురువ దస్తయ్య,మదేపల్లి రాములు, కోళ్ల అప్పప్ప,గుడిసె ఆంజిలయ్య,కురువ బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ జిల్లా మహాసభలకు తరలిన నాయకులు

**సిపిఐ పార్టీ జిల్లా మహాసభలలో గంటి సురేష్ కు కార్యవర్గంలో చోటు**

**కార్యవర్గంలో చోటు కల్పించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు**



కొడంగల్ ఆగస్టు 16 ప్రజా జ్యోతి న్యూస్ : సిపిఐ పార్టీ జిల్లా మహాసభలు శనివారం తాండూర్ పట్టణంలోని సమ్మద్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్ ఆధ్వర్యంలో మహాసభలను నిర్వహించారు, జిల్లా మహాసభల కార్యక్రమానికి కోడంగల్ నియోజకవర్గం నుండి గంటి సురేష్ కుమార్



ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు, ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ సిపిఐ జిల్లా మహాసభలలో గత కార్యక్రమల సమీక్ష తో పాటు భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవ డంతోపాటు నూతన కమిటీ ఏర్పాటుకు జిల్లా మహాసభలు నిర్వహించినట్లు తెలిపారు, జిల్లా మహాసభలలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా గంటి సురేష్ కుమార్ ఎన్నికైనట్లు తెలిపారు. జిల్లా మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పాషా పద్మ హాజరైనట్లు తెలిపారు, సిపిఐ జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించిన సిపిఐ పార్టీ జిల్లా నాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, నాపై నమ్మకం ఉంచి కార్యవర్గంలో చోటు కల్పించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానన్నారు,

ఈ కార్యక్రమంలో సావిత్ర. ఆశమ్మ.శైలజ. అంజమ్మ. అనిత. బాబు. శంకర్ నాయక్. అశోక్. హుస్సేన్. బాబ్యానాయక్. గోవిందు. లాలయ్య.హనుమంతు. శామప్ప , మల్లప్ప, రాజు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామములు కూచిపూడి నృత్య ప్రదర్శన



శేరిలింగంపల్లి,ఆగస్టు 16 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధి శిల్పారామం లో కృష్ణాష్టమి పండుగ పురస్కరించుకొని అభినయ వాణి నృత్య నికేతన్ గురు బాల త్రిపురసుందరి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. భారత దేశ హితాయ, గొల్లపల్లెలో, నారాయణతే, పరమపురుషుడు, వెంకటరమణనే , ముద్దుగారే యశోద,తరంగం,నెమలి నృత్యం, గౌరిని,నవపరిణీతయా అంశాలను కళాకారులూ కుమారి శ్రీసౌమ్య,వెంకట్ దీక్షితులు, శ్రీయ,కోమల్,అనురిత, ఐశ్వర్య, నేత్ర, సాయి నిత్య, హారిక, యజ్ఞ,ఉదయ్,సప్తగిరి అలేఖ్య, చైత్రహాసిని , సాయిచరణ్ లు ప్రదర్శించి అందరిని మెప్పించారు.

## 'నా ఆరోగ్య సవాల్' క్యాంపెయిన్



అమీర్ పేట్,ఆగస్టు16(ప్రజాజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'నా ఆరోగ్య సవాల్' క్యాంపెయిన్ను నిర్వహిస్తున్నట్లు శ్రావణి హాస్పిటల్స్ వైద్య బృందం తెలిపింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో భాగంగా ఆగస్టు 15 నుంచి 25 వరకు ఉచిత సిబిపి, బిపి, షుగర్, ఇసిజి పరీక్షలను అందిస్తోన్నట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే ఇందులో పాల్గొనేందుకు 7,000 అడుగులు నడిచి ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించింది. ఫలితాలను 'డాక్టర్ తార' అనే ఏఐ పరిశీలిస్తుందని పేర్కొంది. మంచి ఫలితాలు వస్తే 'హెల్తీ వారియర్ సర్టిఫికెట్' అందుకుంటారు. అదృష్టవంతులకు లక్కీ డ్రా ద్వారా ఉచిత ఫస్ట్ ఎయిడ్ కిట్లు లభిస్తాయని పేర్కొన్నారు.

## రోగులకు అందుబాటులో లేని వైద్యులు

**గంటల తరబడి నిరీక్షణ**

**జిల్లా ఆసుపత్రిలోని ఓపి విభాగంలో ఘటన**






తాండూర్ ఆగస్టు 16 ప్రజా జ్యోతి:- వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో రాకపోవడంతో చీటీలు చేత పట్టుకుని బారులు తీరిన రోగులకు ఇబ్బందులు తప్పలేదు. శనివారం రోజు ఉదయం ఆసుపత్రికి వచ్చిన రోగులు పేర్లు నమోదు చేసుకొని వైద్యుడిని సంప్రదించడం కోసం గంటల తరబడి లైన్లో నిరీక్షిస్తూ వైద్యుడు ఎప్పుడొస్తాడని ఎదురుచూసిన సన్నివేశాలు కనిపించాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కూడ అక్కడి వైద్యుడు అందుబాటులోకి రాకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాలసి వచ్చింది. ఇలాంటి నిర్లక్ష్యపు వైద్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, రోగులు డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక



**ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలి.**

**జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లోంక నర్సింలు**

తాండూర్ ఆగస్టు 16ప్రజా జ్యోతి :- జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ నేడు 17న, ఆదివారం ఉదయం 8 గంటలకు తాండూర్ పట్టణంలోని విలియమూన్ పాఠశాల మైదానం లో జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ క్రీడాకారుల ఎంపిక ఉంటుందని ఆయన తెలిపారు.అందులో అండర్ 14,16,18,20 విభాగాలలో 600 మీటర్లు, 100 మీటర్లు, 200 మీటర్లు, 300 మీటర్ల పరుగు పందెం, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బహుమతులు, అందజేయడంతో పాటు సర్టిఫికెట్లను అందజేయను నట్లు చెప్పారు. ఈనెల 30,31 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ పెద్దేముల్ మండల అధ్యక్షుడు మహేష్ కుమార్, తదితరులు ఉన్నారు. మరిన్ని వివరాల కోసం క్రీడాకారులు పిఈటి రాము 6300075229, 9951343432 నంబర్లకు ఫోన్ చేసి సంపాదించాలని కోరారు.

## బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా మూల అనిల్ గౌడ్



శేరిలింగంపల్లి,ఆగస్టు 16(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా(అర్బన్) ఉపాధ్యక్షులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన మూల అనిల్ గౌడ్ నియమితులయ్యారు.ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా మూలా అనిల్ గౌడ్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కి,రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకము బాధ్యతలు అప్పగించినందున రంగారెడ్డి జిల్లా అర్బన్ లో పార్టీ అభివృద్ధి కోసం సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**చేవెళ్ల ఆగస్టు 16(ప్రజా జ్యోతి):** శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో వివిధ కాలనీలలో చిన్నారులు రాధకృష్ణుని వేషాధరణతో అలరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కృష్ణునిగా గోపికలుగా అలంకరించి స్థానిక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణుని గోపికల వేషధారణలు చిన్నారులు ఆకట్టుకున్నారు. అనంతరం వివిధ కాలనీలలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సంబరంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**శ్లోక స్కూల్లో చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులు**




**హైదరాబాద్, ఆగస్ట్ 16 (ప్రజా జ్యోతి)** :జియాగూడలోని శ్లోక స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్ని కృష్ణుడి వేషధారణల్లో, విద్యార్థినులు గోపికల వేషధారణల్లో అలరిం చారు. చిన్ని కృష్ణుడి లీలలు తెల్పుతూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, ఉట్టికొట్టే వేడుకలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నాగేశ్వర్, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మనుమని జ్ఞాపకార్థం పండ్లు పంపిణీ







**చేవెళ్ల ఆగస్టు 16(ప్రజా జ్యోతి):** తన మనమని జ్ఞాపకార్థం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న లక్ష్మీ పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. నల్ల మాసుల లక్ష్మి తన కూతురు కుమారుడు గౌతమ్ సాయి గౌడ్ గత సంవత్సరం డెంగ్యూ వ్యాధితో మరణించాడు. అల్లారు ముద్దుగా పెంచుకున్న తన మనుమడు అకస్మాత్తుగా డెంగ్యూ వ్యాధితో చనిపోవడం చాలా బాధాకరమని వాడితో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తన మనుమడి జ్ఞాపకార్థం ఏదైనా సేవ కార్యక్రమం చేపట్టాలని ఉద్దేశంతో తన మొదటి వర్ధంతి సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో పేషెంట్లకు పండ్లను పంపిణీ చేశానని తెలిపారు. తన మనుమని ఆత్మకు శాంతి కలగాలని వారూ దేవుని ప్రార్థించారు.

# అభివృద్ధి సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం









**పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**3 కోట్ల 35 లక్షల నిధులతో ముడిమ్యాల నుంచి మల్కాపూర్ వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన మంత్రి**

**చేవెళ్లలో కోటి 30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభం**

**చేవెళ్ల ఆగస్టు 16(ప్రజా జ్యోతి):** అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామం నుంచి మల్కాపూర్ వరకు మూడు కోట్ల 35 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వ చీఫ్ విఫ్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య తో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రహదారి నుంచి గ్రామానికి వెళ్లడానికి కోటి 30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ,, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఉద్యోగాల కల్పన రైతు భరోసా లాంటి ఎన్నో పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో అంగన్వాడి భవనాలు గ్రామపంచాయతీ భవనాలు బిటి రోడ్డు సిసి రోడ్లు ఫ్లైఓవర్ బ్రిడ్జిలకు అవసరమయ్యే నిధులను మంజూరు చేస్తామన్నారు. ప్రజా అవసరాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీలోనే గెలిచాడని ప్రాంత అభివృద్ధి కోసం అవతల పార్టీకి వెళ్లిన ప్రజలకు సరైన అభివృద్ధి చేయలేకపోయాను అని తిరిగి సొంత ఇంటికి వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. మాజీ సర్పంచ్ల ఎంపీటీసీల పెండింగ్ నిధులను త్వరలోనే విడుదల చేస్తామన్నారు. అనంతరం తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, బలవంత్ రెడ్డి, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, షాబాద్ దర్శన్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతా వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనె సరిత ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, మల్లేష్, సత్యనారాయణ, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండు యాదవ్, లక్ష్మారెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, శంకర్, రామచంద్రయ్య గౌడ్, రాజశేఖర్, జాంగిర్, లక్ష్మణ్ గౌడ్, రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు భక్కారెడ్డి రవీందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మండల ఓబీసీ అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, మహేందర్ ముదిరాజ్, రమేష్ గుప్తా, దుర్గాప్రసాద్, పిఏసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, పాటి దామోదర్ రెడ్డి, సాయికిరణ్ గౌడ్, ఎండి ఖదీర్, ఎండి రఫీక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం,ఆర్డిఓ చంద్రకళ ఎమ్మార్వో కృష్ణయ్య,ఎంపీడీవో హిమబిందు ఎంపీ ఓ విఠలేశ్వర్ ఏసిపి కిషన్ గౌడ్, సిఐ భూపాల్ శ్రీధర్, ఎస్సైలు సంతోష్ రెడ్డి, శిరీష, తేజశ్రీ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రావిరాల గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన గోనెమోని కుమార్





**మహేశ్వరం, ఆగస్టు 16,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో గోనెమోని కుమార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రావిరాల గ్రామ చౌరస్తా వద్ద గాంధీ బొమ్మ దగ్గర గోనెమోని కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఆగస్టు 15, జనవరి 26 గాంధీ జయంతి, కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ఘనంగా గ్రామ పెద్దలతో కలసి నిర్వహించడం జరుగుతుందని గోనెమోని కుమార్ అన్నారు. స్వాతంత్రం కోసం ఎంతోమంది త్యాగాలు చేశారని వారు త్యాగాల నిరంతరం గుర్తుచేసుకొని వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రావిరాల గ్రామ ప్రజలు పెద్దలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ డాక్టర్ మల్లు రవిని కలిసిన తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ

## జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్

## గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్



**మహేశ్వరం, ఆగస్టు 16,(ప్రజా జ్యోతి)** తెలంగాణ ఎంపీల ఫోరం కన్వీనర్ నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి గారిని కలిసిన తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ" ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసిన వర్గీకరణ చట్టం ద్వారా దళితుల్లోని 26 మాల అనుబంధ కులాలకు, రోస్టర్ విధానం వల్ల పూర్తి అన్యాయం జరుగుతుందని ఎస్సీ లోని గ్రూప్ త్రీ లో చేర్చిన 26 కులాల విద్యార్థులకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతున్నాయని ఉద్యోగులకు ప్రమోషన్ రాకుండా పోతున్నాయని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్ గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న)తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ అధ్యక్షులు చెరుకు రామచందర్ గ్రేటర్ వైస్ చైర్మన్ డాక్టర్ వీరస్వామి తాలూకు అనిల్ ల ప్రతినిధి బృందం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి గారని కలిసి ఎస్సీ లోని గ్రూప్ త్రీ ఇంట్లో ఉన్నాం 26 మాల కులాలకు అన్యాయం జరగకుండా చూడాలని ఇట్టి విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించాలని వెంటనే రోస్టర్ విధానాన్ని సవరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాల సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వర్గీకరణ వలన, మాల 26 కులాలకు, విద్యా,ఉద్యోగు రంగంలో జరుగుతున్నటువంటి నష్టం మీద, సుదీర్ఘంగా చర్చించడం జరిగింది, ముఖ్యమంత్రి అవగాహన



రాహిత్యంతో, మేధావులతో,న్యాయ నిపుణులతో,చర్చించకుండా జనాభా లెక్కలు చేయకుండా,ఇప్పటివరకు 59 కులాలలో ఎవరికి ఎవరు అభివృద్ధి చెందారు లెక్కలు తీయకుండా, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం,తన వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోవడం కోసం మాల మాల అనుబంధ కులాలకు, ఐదు శాతం రిజర్వేషన్లు, రోస్టర్ లో అన్యాయం చేసిన విధానాన్ని, ఆయనతో చర్చించడం జరిగింది. రిజర్వేషన్ల పైన రోస్టర్ పైన, పునర్ సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని,చంద్రబాబు నాయుడు, కిషన్ రెడ్డి, వేసిన పన్నాగంలో, రేవంత్ రెడ్డి కూడా పడ్డాడని మాల కమ్యూనిటీని రిజర్వేషన్లు దూరం చేయడమే ప్రధాన ఉద్దేశం కనబడుతుంది. దీనిపైన మాల మంత్రులు,ఎంపీలు ఎమ్మెల్యేలు, గ్రూప్ 1, 15 కులాలకి, గ్రూప్ 2 ఉన్న 17 కులాలకి, గ్రూప్ 3 లో ఉన్న 26 కులాలకి, రిజర్వేషన్లను దూరం చేసే కుట్రగా కనబడుతుంది, వెంటనే ప్రభుత్వం, 58 కులాలకు జరుగుతున్న నష్టం మీద, రిజర్వేషన్ వర్గీకరణ చేసిన తీరు పైన పునర్ సమీక్ష చేసి, రెండు శాతం రిజర్వేషన్లు, 20 రూపు రెండు రోస్టర్ పాయింట్స్ కేటాయించి ఈ కులాలకు న్యాయం చేయాలని లేకపోతే ముఖ్యమంత్రి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నిర్మిస్తామని మల్లు రవి తో తెలిపారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం అందుకున్న యస్ఐ అబ్దుల్ హాఫీజ్

**పరిగి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** కలెక్టర్ పేసి లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సబ్ ఇన్స్పెక్టర్ పోలిస్ గా జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ హాఫీజ్ ఉత్తమ సేవలకు స్పీకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమక్షంలో రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి తదితరులు ఉన్నారు.





యస్ఐ అబ్దుల్ హాఫీజ్ కు సన్మానించిన తాహేర్ అలీసబ్ ఇన్స్పెక్టర్ పోలిస్ గా జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ హాఫీజ్ ఉత్తమ సేవలకు స్పీకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా పరిగి మున్సిపల్ 14 వార్డు మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ వారి నివాసంలో కలిసి పూలమాలలు వేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో యూసుఫ్ భాయ్, ముహమ్మద్, అస్తాఫ్ పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎంపీ



**చేవెళ్ల ఆగస్టు 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహొూత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్ బిజెపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## కృష్ణా భగవాన్ పూజలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్





**మహేశ్వరం, ఆగస్టు 16,(ప్రజా జ్యోతి)** శ్రీ కృష్ణా జన్మాష్టమి సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ కృష్ణా భగవానుని పూజలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతిని ధులు ఏ బీమ్ రాజ్, గాజుల మధు, చిల్లం పల్లి రాజా శేఖర్, బొజ్జ పరమేష్, శ్యాం సుందర్, శివకుమార్ చారి, అనిల్, నికిల్ పాల్గొన్నారు.తదనంతరం పంతులు వెంకటాచారి పుట్టినరోజు వారి పుత్రుడు ఇరువురి పుట్టినరోజు సందర్భంగా వారికి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# వచ్చే నెల నుంచి బ్యాగుల్లో రేషన్ బియ్యం?




**శేరిలింగంపల్లి,ఆగస్టు16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతుంది.రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకి శుభవార్త చెప్పబోతుందని సమాచారం.మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేశారు కనుక.. ఆగస్టు వరకు రాష్ట్రంలో రేషన్ పంపిణీ ఆగిపోయింది.వచ్చె నెల అనగా సెప్టెంబర్ నుండి రేషన్ పంపిణీ తిరిగి ప్రారంభం కాబోతుంది. ఈ క్రమంలో రేషన్ తీసుకునే వారికి ఉచితంగా రేషన్ బ్యాగులను ఇవ్వనుంది.ఈ బ్యాగుల్లో సన్న బియ్యంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలు కూడా ఉంటాయని తెలుస్తోంది.ఇప్పటికే ఈ బ్యాగులు రాష్ట్రంలోని అన్ని రేషన్ డిపోలకు చేరాయని అధికారులు తెలిపారు.సెప్టెంబర్ నెల నుంచి రాష్ట్రంలోరేషన్ తీసుకునే వారికి సన్న బియ్యంతో పాటు ఈ ప్రత్యేకమైన బ్యాగులను ఉచితంగా ఇవ్వనున్నారు.ఈ బ్యాగును బయట కొనాలంటే రూ.50 వరకు ఉంటుంది.ఈ బ్యాగులపై సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ఫొటోలతో పాటుగా.. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటో కూడా ఉంటుంది.అలానే ఈ బ్యాగు మీద ఇందిరమ్మ అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలకు సంబంధించిన వివరాలను కూడా ముద్రించారు

# ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వం, జీవన విధానం నేటి కలియుగంలోను మనకు గొప్ప ప్రేరణిస్తాయి

**శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనాలకే పరిమితం కాదు, అదొక విజ్ఞాన భాండాగారం**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**కూకట్ పల్లి, ఆగస్ట్ 16 (ప్రజా జ్యోతి) :** కృష్ణాష్టమి పురస్కరించుకొని బాలానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీ నంద గోకుల యాదవ సంఘం ఆహ్వానం మేరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. పిల్లలు గోపికలు, కృష్ణుని వేషధారణలో ఆటపాటలతో సందడి చేసారు. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమాభావంతో స్వీకరిస్తూ, అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని అన్నారు. కృష్ణతత్వం మానవుని మనసులో ఆత్మస్థైర్యం పెంపొందిస్తుందని ప్రేమ, త్యాగం, ధైర్యం, సహనం మానవజీవితంలో అంతర్భాగమై ఉన్నాయన్నారు. ఆదర్శపుత్రుడు, సోదరుడు, మిత్రుడు, సంబంధ బాంధవ్యాలతో సంబంధం లేకుండా ఎల్లపుడూ ధర్మానికి అండగా నిలిచే ఆదర్శ సారధిగా భగవాన్ శ్రీ కృష్ణుడు జీవిత మార్గం ఆచరణీయం. శ్రీ కృష్ణుడు బోధించిన భగవద్గీత మానవాళికి మార్గదర్శకమని, కృష్ణాష్టమి పర్వదినం ప్రజల జీవితంలో ఆనందం, శాంతి నింపాలని శ్రీకృష్ణ భగవానుడిని కోరుకున్నామని తెలిపారు. యాదవ సంఘం అధ్యక్షులు నాగరాజు యాదవ్, ఉపాధ్యక్షులు మధు యాదవ్, కార్యదర్శి రాము యాదవ్, ట్రెజరర్ స్వామి యాదవ్, తిరుపతయ్య యాదవ్, సత్యం యాదవ్, మౌలాలి యాదవ్, శ్రీను యాదవ్, నరసింహ యాదవ్, నాగరాజు యాదవ్, ఈశ్వర్ యాదవ్, గణేష్ యాదవ్, మధు యాదవ్, భాస్కర్ యాదవ్, బాలకృష్ణ యాదవ్, యాదవ సంఘం సభ్యులు, మహిళలు, నాయకులు, స్థానిక వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధర్మ సంస్థాపనకై అవతరించిన భగవానుడు శ్రీ కృష్ణుడు.



**తిరుమలగిరి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)**దుష్ట శిక్షన శిష్ట రక్షణ ద్వారా ధర్మ సంరక్షణ స్థాపనకు అవతరించిన భగవాన్ శ్రీకృష్ణుని జన్మాష్టమి నాడు ఆయనకు పూజలు చేయడం ద్వారా ఎంతో పుణ్యం సిద్ధిస్తుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా న్యూ బోయినపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో నేతాజీనగర్ యాదవ భవన్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన ఆయన గోపూజ చేసి,శ్రీ కృష్ణ పతాకవిష్కరణ,హెూమం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భగవద్గీతలో శ్రీ కృష్ణుడు బోధించినట్లుగా ప్రశాంతమైన మనస్సు ధైర్యంతో కష్టాలు ఎదుర్కోవాలని అన్నారు.ఆయన చేసిన ధర్మ బోధనల ఆధారంగా ప్రతి మానవుడు ప్రశాంత జీవిత మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తుమ్మల మల్లేష్ యాదవ్, ఆలూరి వెంకటేష్ యాదవ్,ముకేశ్ యాదవ్, మహేందర్ యాదవ్,అరుణ్ యాదవ్,శశి రాజ్ యాదవ్,దయానంద్ యాదవ్,సిహెచ్ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఐక్యత అవార్డు-25కు కందకట్ల సిద్ధురెడ్డి ఎంపిక



**హైదరాబాద్, ఆగస్ట్ 16 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు-2025, జాతీయ ఐక్యత అవార్డు-2025 లను సమాజ సేవలందిస్తున్న సిద్ధు రెడ్డిని ఎంపిక చేశామన్నారు. 1981లో శంషాబాద్‌లో కందకట్ల కృష్ణారెడ్డి-బుచ్చమ్మ దంపతులకు జన్మించిన సిద్ధు రెడ్డి ఒక దార్శనిక వ్యాపారవేత్త, దాత, విద్యావేత్త కందకట్ల కెఎస్ఆర్ ప్రాజెక్ట్సను స్థాపించారు. ఈ అవార్డును శాసన మండలి డిప్యూటీ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ బండ ప్రకాష్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దండ్రు కుమారస్వామి, ప్రముఖ విద్యావేత్త వైద్య రత్న లైయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సభాధ్యక్షులుగా నిర్వహిస్తారని, డిస్టిక్ చైర్ పర్సన్, జంతు సంరక్షణ లైన్స్ ఇంటర్నేషనల్ 320 డి లయన్ ప్రేమ్ చంద్ మునోట్ జైన్ గౌరవ అతిధులుగా పాల్గొని అందజేస్తారని తెలిపారు.

# మత్తు పదార్థాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత.






**తిరుమలగిరి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కారానా సిఐ బి అనురాధ పిలుపుని చ్చారు.కారానా పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకగూడ హనుమాన్ ఆలయం మడ్‌ఫోర్ట్ కమ్యూనిటీ హాల్‌లో తిరుమలగిరి ఎసిపి రమేష్ నేతృత్వంలో శనివారం డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే నేటి యువత అన్ని విధాలుగా అభివృద్ధి చెందితేనే సాధ్యం అవుతుందని అన్నారు.అలాంటి యువత చెడు వ్యసనాలకు,మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా దేశ సమగ్రత,భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.మత్తు పదార్థాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని,గంజాయి సేవించడం అమ్మడం నేరమని అలాంటి వారు ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అదేవిధంగా గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.గణేష్ నవరాత్రుల ఉత్సవాలు,ఊరేగింపుల గురించి గణేష్ మండపాల నిర్వాహకులతో పలు అంశాలపై చర్చించి సూచనలు చేశారు.గణేష్ నవరాత్రి సందర్భంగా మతపరమైన గొడవలు,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు,గణేష్ మండపాల నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మేయర్ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతి వేడుకలు

**సామాజిక రాజకీయ ఉద్యమాలకు నాంది పలికిన కృష్ణస్వామి జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం**

**అఖిల భారత ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్**



బాలానగర్, ఆగస్ట్ 16 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో ముదిరాజ్ సంఘ వ్యవస్థాపకులు, మాజీ మేయర్ కీశే.స్వర్గీయ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ నేపధ్యంలో బాలానగర్ డివిజన్ పరిధిలో శనివారం బాలానగర్ శోభన బస్ స్టాప్ వద్ద అఖిల భారత ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ పాల్గొని కోర్వి కృష్ణస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సామాజిక రాజకీయ ఉద్యమాలకు నాంది పలికిన కృష్ణస్వామి జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన హైదరాబాద్ నగర తొలి మేయర్ గా 1957%-%1958 సంవత్సరానికి హైదరాబాద్ నగర మేయర్‌గా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి కార్పొరేటర్ ఆగం పాండు, కూకట్ పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఇంచార్జి అంబటి శ్రీనివాస్ ముదిరాజ్, పారిశ్రామికవేత్త మర్రి ప్రభాకర్, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, బాలానగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు బాలింగ్ రాము ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు కాలకుంట్ల స్వాతి, తులసి, పాలమూరు రాజు, ఈట్టెం సత్యనారయణ, ఇంద్రానగర్ బాలస్వామి, మల్లేష్, బంగారయ్య, పిట్ల రాజు, ముత్యాల మురళి, రవి, అశోక్, తిరుపతి ముదిరాజ్ మరియు ముదిరాజ్ మహా సభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఐక్యత అవార్డు-25కు ఫిలోమన్ సిల్వెస్టర్ ఎంపిక

**ఈనెల 19న అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలలో అందజేత**

హైదరాబాద్, ఆగస్ట్ 16 (ప్రజా జ్యోతి) : తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న అబిడ్స్ బొగ్గులకు ంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు-2025, జాతీయ ఐక్యత అవార్డు-2025 లను సమాజ సేవలందిస్తున్న ఫిలోమన్ సిల్వెస్టర్ ను ఎంపిక చేశామన్నారు. 1988 మార్చి 4 న జన్మించిన ఫిలోమన్ సిల్వెస్టర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంబీఏ పట్టా పొందారు. ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషలలో నిష్ణాతుడైన మీడియంలో అగ్ర రచయిత, మేనేజ్డ్ ఐటీ సర్వీసెస్, ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వ్యాపార అభివృద్ధిలో రాణిస్తున్న అనుభవజ్ఞుడైన ప్రొఫెషనల్, ఆస్ట్రేలియాలోని డిజిటల్ ఆర్మర్‌లో కనెక్ట్‌వైజ్ మేనేజర్, క్లేరాక్ టెక్నాలజీస్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా సేవలు అందిస్తున్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ బండ ప్రకాష్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దంద్రు కుమారస్వామి, ప్రముఖ విద్యావేత్త వైద్య రత్న లైయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సభాధ్యక్షులుగా నిర్వహిస్తారని, డిస్టిక్ చైర్ పర్సన్, జంతు సంరక్షణ లైన్స్ ఇంటర్నేషనల్ 320 డి లయన్ ప్రేమ్ చంద్ మునోట్ జైన్ గౌరవ అతిధులుగా పాల్గొంటారని తెలిపారు.



# జాతీయ జెండాను అవమానించిన మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

**సీపీఎం మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్**

మొయినాబాద్: ఆగస్ట్ 16 (ప్రజా జ్యోతి )

మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు వార్డులో 12 గంటలకు జాతీయ జెండాను ఎగురవేయడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.దీనికి కారణమైన మున్సిపల్ కమిషనర్ను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఎం పార్టీ మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ గారిని, జిల్లా కలెక్టర్ గారిని డిమాండ్ చేశారు భారతదేశంలో పుట్టి ప్రభుత్వ అధికారి అయ్యుండి జాతీయ జెండాను అవమాన పరుస్తూ 12 గంటలకు జాతీయ జెండాను ఎగరవేయడం మున్సిపల్ కమిషనర్ జాతీయ జెండాను అవమానించడమే అని అన్నారు జాతీయ జెండాను ఆఫ్టాల్ జెండా అని ఎలా సంబోధిస్తారు ఈ దేశంలో పుట్టి ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్న కమిషనర్ అహంకార ధోరణికి ఇది నిదర్శనం అని అన్నారు. స్వతంత్ర దినోత్సవం నాడు జరిగిన ఘటనపై మున్సిపల్ ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ విచారణ జరిపి మున్సిపల్ కమిషనర్ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో మున్సిపల్ ఆఫీస్ ముందు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. కమిషనర్ పై చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ ఉన్నతాధికారులకు,మున్సిపల్ శాఖ మంత్రి కి ఫిర్యాదు చేస్తామని అన్నారు,




# వరల్డ్ అప్రిసేషన్ సర్టిఫికెట్ అందుకున్న : తాళ్ల అంజయ్య



**మహేశ్వరం, ఆగస్టు 16,(ప్రజా జ్యోతి)** ఇంటర్నేషనల్ మాజీ ప్రెసిడెంట్ చేతుల మీదుగా వరల్డ్ అప్రిసేషన్ సర్టిఫికెట్ అందుకోవడం చిరస్మరణీయం మిత్రులందరికీ ఈ 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు బుధవారం రాత్రి సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్లో 320ఏ జిల్లా టెన్త్ యాన్యువల్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ మాజీ ప్రెసిడెంట్ ఫ్రాంక్ మోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 320ఏ జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి గత నెల 17న యూఎస్ఏ లో గవర్నర్గా పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా నేను తాళ్ల అంజయ్య, ఎల్సీ కందుకూర్ ని 320 ఏ జిల్లా క్యాబినెట్ సెక్రటరీగా బుధవారం రాత్రి బాధ్యతలు చేపట్టాను.ఈ సందర్భంగా గవర్నర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి నాకు ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు లయన్ జె ఫ్రాంక్ మోర్ చేతుల మీదుగా అత్యుత్తమైన ప్రస్తుత ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఏపీ సింగ్ చే జారీ చేయబడిన అప్రిసేషన్ సర్టిఫికెట్ను నాకు అందజేశారు. ఈ సర్టిఫికెట్ నాకు ఎంతో విలువను గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. ఈ (అవార్డు) సర్టిఫికెట్ తో నాలో మరింత సేవాభావాన్ని పెంపొందించింది. ఈ భావనతో లైనిజంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కొత్త సభ్యులను లైనిజంలో చేర్పించడానికి కొత్త కబ్లను ఏర్పాటు చేయడంలోనూ యువతను లియో లైన్స్ గా మార్చి దేశానికి ఆవు పట్టుగా తీర్చిదిద్దేటట్లుగా నేను కృషి చేస్తాను అందుకు ఆ భగవంతుడు నాకు మంచి అవకాశాన్ని టైమును అందజేసినందుకు ఆ భగవంతునికి నేనెప్పుడూ ఎల్లవేళల పనిచేస్తానని తాళ్ల అంజయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో లైన్ పెద్దలు బాబురావు, పి ఐ డి ఆర్ సునీల్ కుమార్, 320 ఏ జిల్లా గవర్నర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి,చీఫ్ అడ్వైజర్ శ్రీ గంగాపురం చెన్నకేశవరెడ్డి ,ఈవెంట్ చైర్మన్ ఎస్ నరేందర్ రెడ్డి , ఈవెంట్ కో చైర్మన్ లు జూలూరి రఘు, రాధాకృష్ణ , మనోజ్ కుమార్ పురోహిత్, ఫస్ట్ డిస్టిక్ వైస్ గవర్నర్ సురేష్ జగనని, రెండవ వైస్ గవర్నర్ డాక్టర్ శశికాంత్ వీరితో పాటు మా సోదరుడు డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ బిఆర్ రామ్ రెడ్డి, నాగర్ కర్నూల్ హాకింగ్ విశ్వప్రసాద్, కె యాదయ్య గౌడ్, ఈవెంట్ సెక్రటరీ హరి దర్శన్ సాలికే, ఈవెంట్ ట్రెజరర్ ఎన్ వి చారి తదితరులు పాల్గొన్నారు

## మత్తు పదార్థాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత.



**తిరుమలగిరి ఆగష్టు 16 (ప్రజాజ్యోతి)** మత్తు పదార్థాల నివారణకై ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని గోపాలపురం ఎసిపి సుబ్బయ్య పిలుపునిచ్చారు.సికింద్రాబాద్ రేతిఫైల్ బస్టాండ్లో ఎసిపి,గోపాలపురం సిఐ మధుకుమార్ ల ఆద్వర్యంలో మత్తు పదార్థాల నివారణ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు సమాజంలో మత్తు పదార్థాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని,గంజాయి సేవించడం అమ్మడం పెద్ద నేరమని అలాంటి వారు ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.మత్తు పదార్థాలు సేవించడం వల్ల ఒక వ్యక్తితో పాటు కుటుంబం,దేశం పూర్తిగా పాడైపోయే ప్రమాదకర పరిస్థితులు ఉంటాయని తెలిపారు.భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే నేటి యువత ప్రధాన కారణమని అలాంటి యువత చెడు వ్యసనాలకు,మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా దేశ సమగ్రత,భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం దాదాపు100మంది యువకులతో కలిసి డ్రగ్స్ వద్దు,దేశ భవిష్యత్తే ముద్దు అని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వెస్ట్ మారేడ్ పల్లి సిఐ వెంకటేష్,ఎస్ఐ వేణుగోపాల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్ ఖజా మొయిజుద్దీన్ పై ప్రభుత్వం తప్పక చర్యలు తీసుకోవాలి.



### బీఆర్ఎస్ నాయకులు పెద్ద మంగళారం మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి

### స్వాతంత్ర దినోత్సవం రోజు జాతీయ జండా ఎగరవేయకపోవడం సిగ్గుచేటు.

**మొయినాబాద్ :ఆగష్ట్ 16 (ప్రజా జ్యోతి )** మున్సిపల్ కమిషనర్ ఖజా మోయిజుద్దీన్ మున్సిపల్ పరిధిలోని ఆయా గ్రామాలలో గల పాత గ్రామపంచాయతీలపై త్రివర్ణ జండాను ఎగరవేయకపోవడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ నాయకులు పెద్ద మంగళారం మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకటరెడ్డి,నాయకులు పేర్కొన్నారు. శనివారము మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి మాట్లాడుతూ..దేశద్రోహం కంటే ఎక్కువ మున్సిపల్ కమిషనర్ జెండా ఎగర వేయకపోవడం, మున్సిపల్ చైర్మన్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతదేశంలో కులమతాల కచ్చితంగా అందరూ కలిసి ఉంటున్న తరుణంలో ఇలాంటి వివక్ష చూపడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. మున్సిపల్ ఏర్పడి ఆరు నెలలవుతున్న ఆ గ్రామాలలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయాలు ప్రస్తుతం పురపాలక సంఘాలుగా కొనసాగుతున్నప్పటికీ పురపాలక ముందు 15ఆగస్టు రోజు జెండా ఎగరవేకపోవడం ఎంతవరకు సమంజసం అని అర్థమవుతుందని అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నరోత్తం రెడ్డి, ముదిగొండ శ్రీహరి యాదవ్, కొత్త నరసింహారెడ్డి, ముదిగొండ రవి యాదవ్, మోర శ్రీనివాస్, రాహుపు, సురేందర్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, సత్తిరెడ్డి, పెద్ద మంగళారం నరసింహారెడ్డి, సంగం రాజు గౌడ్, పరమేష్, యువజన విభాగం నాయకులు అరవింద్ రజక, ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు చోరీ రాజ్యాంగ ఉల్లంఘన

### ఓటు చోరీ వ్యతిరేకంగా భీమ్ భరత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**చేవెళ్ల ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):** ఓటు చోరీ చేసి బిజెపి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ మండిపడ్డారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గంలో శంకర్పల్లి పట్టణ కేంద్రంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ




ఇన్చార్జి భీమ్ భారత్ ఆధ్వర్యంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఓటు చోర్ గడి చోర్ కొవ్వొత్తుల ర్యాలీలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి శివసేనారెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రామ్మోహన్, చైర్మన్ జ్ఞానేశ్వర్ పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ కిషన్ పిసిసి వైస్ చైర్మన్ వేణు రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్, పారిజాతం నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఓటు చోరీపై చేస్తున్న పోరాటంలో ఒకరి ఓటు దొంగలించడం అంటే హక్కులను దొంగలించడమేనని అన్నారు. మోడీ ఓటు చోరీ చేయడం అనేది ప్రజాస్వామ్యానికి రాజ్యాంగానికి చేసిన ద్రోహం అని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడం ప్రతి పౌరుడు కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి మొయినాబాద్ మండల అధ్యక్షులు మానేయ నవాబ్పేట్ అధ్యక్షులు వెంకటయ్య షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య నర్సింలు చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రమ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సీనియర్ నాయకులు డివిజన్ పార్టీ అధ్యక్షులు విజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ధర్మ మార్గాన్ని బోధించిన భగవాన్ శ్రీకృష్ణుడు

**తిరుమలగిరి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** భగవద్గీత ద్వారా ధర్మ మార్గాన్ని బోధించి,ఎప్పటికైనా ధర్మమే విజయం సాధిస్తుందని సర్వ మానవాళికి శ్రీకృష్ణుడు సత్య మార్గాన్ని చూపారని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం సికింద్రాబాద్ లోని ఇస్కాన్ దేవాలయాన్ని ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు శ్రీకృష్ణుని ధర్మం,ప్రేమ,కరుణ బోధనలు నేటికీ మనకు స్పూర్తి ధాయకం అని పేర్కొన్నారు.

అందుకే ప్రతి ఒక్కరు ఆయన చూపిన సత్యమార్గాన్ని ఎంచుకొని ప్రశాంత జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఎమ్మెల్యే వెంట రాంగోపాల్



పేట,బన్సీలాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్,వెంకటేషన్ రాజు,నాయకులు మహేష్ యాదవ్, వెంకట్,ఆలయ కమిటీ సభ్యులు సహదేవ్ దాస్,రాధిక పతి,హరికృష్ణ,భక్త సురేష్ తదితరులు ఉన్నారు.

# కారుపై విరిగి పడిన చెట్టు కొమ్మలు

### తృటిలో తప్పిన పెను ప్రమాదం.

**తిరుమలగిరి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినపల్లి రామన్నకుంట చెరువు సమీపంలోని పుల్లారెడ్డి భవనం సమీపంలో శనివారం పెను ప్రమాదం తప్పింది.బాపూజి నగర్ నుండి మేడ్చల్ వైపు వెళ్తున్న టిఎస్ 08ఎఫ్ఎం 5460 అనే నెంబర్ గల కారుపై అకస్మాత్తుగా పెద్ద చెట్టు కొమ్మలు విరిగి పడ్డాయి.ఈ ప్రమాదంలో కారు స్వల్పంగా దెబ్బ తిన్నది.కాగా కారులో ఉన్న రాజకుమారి అనే మహిళకు స్వల్ప గాయాలయ్యాయి.రోడ్డుపై చెట్టుకొమ్మలు విరిగిపడి ప్రమాదం ఏర్పడడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది.అటుగా వెళుతున్న హస్మత్ పేటకు చెందిన వాహెద్,జహీర్ అనే యువకులు ప్రమాద విషయాన్ని గమనించి వెంటనే



స్థానిక ట్రాఫిక్ పోలీసులకు,మున్సిపల్ అధికారులకు సమాచారం అందించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు అధికారులకు సహకరించారు.రోడ్డుపై




ఏదైనా ప్రమాదం జరిగితే సెల్ఫీలు,వీడియోలు తీసుకునే ఈ రోజుల్లో హస్మత్ పేట కు చెందిన యువకులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించడంతో స్థానికులు అభినందించారు.

## విద్యార్థుల ఉన్నత చదువులకు ఎల్లప్పుడూ సహకరిస్తా..!

### రాము నాయక్



**నందిగామ, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు చదువులలో ఉన్నతంగా రాణించేందుకు పై చదువుల కోసం ఎల్లప్పుడూ సహకరిస్తానని యువ నాయకుడు రాము నాయక్ భరోసాని ఇచ్చారు. నందిగామ మండలంలోని చాకలిదాని గుట్ట తండాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాము 79వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని విద్యార్థులకు నోటుబుక్కులను పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు, వారి ఉన్నత చదువులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో బైక్ బైక్ రేసింగ్ ఇద్దరు అరెస్ట్

### బైకులపై వెళ్తూ విన్యాసాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్




**రాజేంద్రనగర్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** బైకులపై వెళ్తూ విన్యాసాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సాతంరాయ్ వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి ప్రమాదకరమైన రీతిలో బైకుతో కొందరు యువకులు విన్యాసాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో రంగంలోకి దిగిన శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులు నంబర్ ప్లేట్ ఆధారంగా కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ బోరబండ కు చెందిన నలుగురు యువకులు తమ బైకులతో ప్రయాణికులకు ఇబ్బంది కలిగించే విధంగా విన్యాసాలు చేస్తూ తమకు ఇబ్బంది కలిగించారని సోషల్ మీడియాలో నటిజన్లో ఫిర్యాదు మేరకు విన్యాసాలు చేస్తున్న నలుగురు యువకులలో ఇద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగింది, బైకులపై వెళుతూ ఇతర ప్రయాణికులు ఇబ్బంది కలిగించేలా విన్యాసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విద్యార్థుల ప్రవర్తన పై తల్లిదండ్రులు కచ్చితంగా అన్నిగా ఉంచాలన్నారు. నిబంధనలు ను పాటించని యువకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# శంషాబాద్‌లో ఎంఆర్జీ ఫామ్ హౌస్ పై పోలీసుల దాడులు

### హుక్కా సేవిస్తున్న 7 మంది నిందితుల అరెస్ట్

### నిందితుల నుండి ఒక స్కూటీ, 5 సెల్ ఫోన్లు, హుక్కా సామాగ్రి స్వాధీనం

### ఫామ్ హౌస్ యజమానిపై కేసు నమోదు

### ఫామ్ హౌస్ లలో నిబంధనలకు విరుద్ధంగా పార్టీలు నిర్వహిస్తే చర్యలు తప్పవు- శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా ఓ ఫామ్ హౌస్ లో హుక్క సేవిస్తున్నరన్న పక్క సమాచారంతో పోలీసులు దాడులు చేసి నిందితులను అరెస్టు చేసిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిగూడ లో చోటు చేసుకుంది.





శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గండిగూడ లో ఉన్న ఎంఆర్జి ఫామ్ హౌస్ లో కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతి లేకుండా పార్టీ నిర్వహిస్తూ హుక్కాసేవిస్తున్నారని పక్క సమాచారం రావడంతో గురువారం రాత్రి శంషాబాద్ పోలీసుల బృందం ఒక్కసారిగా దాడులు నిర్వహించి తనిఖీలు నిర్వహించగా కుక్క సేవిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఫామ్ హౌస్ లో హుక్కా సేవిస్తున్న 7 మంది నిందితులు హైదరాబాద్ పాతబస్తీకి చెందిన మహమ్మద్ దస్తగిరి, షేక్ అసద్, అర్బజ్ షరీఫ్, సయ్యద్ అర్బజ్, మహమ్మద్ అమీర్, మహమ్మద్ రిహాన్, మహమ్మద్ ఫరజ్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక స్కూటీ, 5 సెల్ ఫోన్లు, హుక్క సేవిస్తున్న సామాగ్రి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరేందర్ రెడ్డి తెలిపారు. పట్టుబట్ట నిందితులో అందరూ విద్యార్థులే ఉన్నారు. అడ్డుపడ్డ ఏడు మంది నిందితుల్లో ఒక మైనర్ కూడా ఉన్నారన్నారు.గతంలోనూ గండిగూడ లోని ఎంఆర్జీ ఫామ్ హౌస్ లో ఇలాంటి ఘటనలు జరిగాయని అప్పట్లో ఫామ్ హౌస్ పై కేసులు కూడా ఉన్నాయన్నారు. ఇప్పుడు ఫామ్ హౌస్ యజమానిపై కూడా కేసు నమోదు చేశామన్నారు.

ఫామ్ హౌస్ లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన ఫామ్ హౌస్ యాజమాన్య బాధ్యత వహించాలన్నారు.

నిబంధనల విరుద్ధంగా ఫామ్ హౌస్ లో పార్టీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక చవితి పండుగ జరుపుకోవాలి



### శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్

### గణేష్ పండుగ సందర్భంగా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ లోని ఫంక్షన్ హాల్ లో పీస్ కమిటీ సమావేశం

### పాల్గొన్న శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్, సిఐ నరేందర్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక చవితి పండుగ జరుపుకోవాలని శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.వినాయక పండుగ సందర్భంగా శంషాబాద్ మండలంలోని వివిధ వినాయక కమిటీ సభ్యులతో శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపులోని ఎస్వీ రెడ్డి ఫంక్షన్ హాల్ నిర్వహించిన పీస్ కమిటీ సమావేశానికి శంషాబాద్ ఏసిపి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ గ్రామంలోనైనా వినాయక విగ్రహాన్ని నిలబెట్టాలంటే పోలీసుల వద్ద అనుమతి తీసుకొని ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన చర్యలు తప్పవు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రమేష్ యాదవ్, జగన్ గౌడ్, శ్రీనివాసరెడ్డి, నాయకులు కోటేశ్వర్ గౌడ్ ప్రభాకర్ యాదవ్ జుర్కి రమేష్ నరసింహ, వివిధ గ్రామాలకు సంబంధించిన నాయకులు, యువజన సంఘం నాయకులు, గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి వాజ్ పేయి చేసిన కృషి మరువలేనిది



### బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి

### మాజీ ప్రధాని చిత్రపటానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు

**చేవెళ్ల ఆగస్టు 16(ప్రజా జ్యోతి):** దేశాభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాలకు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి కృషి మరువలేనిదని మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు.భారతరత్న, పద్మవిభూషణ్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి మాట్లా డుతూ... భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరిచిన దురదృష్ట గల నాయకుడు అటల్ బిహారి వాజ్పేయి అని అన్నారు. ఆయన దేశభక్తి కవిత్వం ప్రసంగాల లోతు ప్రజలకు ఎప్పటికీ ప్రేరణ. ప్రధానిగా ఉన్న సమయంలో అనేక నిర్ణయాలు సుస్థిర ఆర్థిక విధానాలు అంతర్జాతీయ వేదికలపై భారత ప్రతిష్టను పెంచిన ఆయన కృషి మరువలేనిది. శాంతి ప్రగతి ఐక్యత పట్ల ఆయన చూపిన కట్టుబాటు నేటి తరానికి ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడిచి దేశా అభ్యున్నతికి కృషి చేయడం మనమందరం బాధ్యతగా గుర్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, జై శంకర్, పత్తి సత్యనారాయణ, కృష్ణారెడ్డి, అశోక్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, గణేష్ భార్గవ్ రెడ్డి ప్రకాష్ కరుణాకర్, పాగా వెంకటేష్ చాకలి శ్రీనివాస్, రవి, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, జయసింహారెడ్డి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొర్వి కృష్ణస్వామి సేవలు చిరస్మరణీయం

**తిరుమలగిరి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** ముదిరాజుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన కొర్వి కృష్ణస్వామి సేవలు చిరస్మరణీయమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు.నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్ నగర మొదటి మేయర్,ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్131వ జయంతిలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు





అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు విద్యతోనె పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని నమ్మిన ఆయన అంబేద్కర్,పూలే లను ఆదర్శంగా తీసుకుని వారి బాటలోనే వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు.అంతేకాకుండా1921లోనే హైదరాబాద్ నగరంలో బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటు చేయించిన మహనీయులు అని,ఆయన సమాజ సేవ ద్వారానే ప్రజలకు దగ్గరయ్యారని, చట్టసభల ద్వారానే ప్రజలకు మరిన్ని సేవలు చేయవచ్చు అనే ఒక గొప్ప ఆలోచనతో రాజకీయాలలో అడుగుపెట్టి1957లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ నగర మొట్టమొదటి మేయర్ గా ఎన్నికయ్యారని అన్నారు.ఆయన పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు కూడా తెలియాలనే ఉద్దేశ్యం తోనె ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో ఆయన చరిత్రను పాఠ్యాంశంగా చేర్చారని అన్నారు.ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆయన జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని, అదేవిదంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో ముదిరాజ్ భవన నిర్మాణానికి కూడా కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్రంలో ముదిరాజులు ఎదుర్కొంటున్న కష్టాలను గ్రహించిన ఆయన ముదిరాజ్ మహాసభ స్థాపించి వారికోసం నిరంతరం శ్రమించిన మహనీయుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,పలువురు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన అబ్దుల్లాపూర్ మెట్టు పోలీసులు





**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)**
చట్ట విరుద్ధంగా నిషేధిత గంజాయి ప్యాకెట్లను కారులో తరలిస్తున్న వ్యక్తిని అబ్దుల్లాపూర్ మెట్టు పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అబ్దుల్లాపూర్ మెట్టు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రోజు రాత్రి 9:30 గంటల సమయంలో విజయవాడ జాతీయ రహదారి బాటసింగారం నుండి హైదరాబాద్ వైపు వస్తున్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ముందు గల డివైడర్ ను మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు( టీఎస్ 26 డి 1004) ఢీ కొట్టిందన్న సమాచారం అందుకున్న అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు అక్కడకు చేరుకున్నారు. గాయపడిన వ్యక్తిని ఖమ్మం పట్టణం కాల్వ గట్టుకు చెందిన భూక్య మధు (33) గా గుర్తించారు. కారులో ఉన్న ఆ వ్యక్తి మత్తుగా కదులుతున్న తీరును గమనించిన పెట్రోలింగ్ సిబ్బంది అనుమానంతో అతని కారును తనిఖీ చేయగా వెనుక సీటు ముందు సీటుకు మధ్యలో బ్యాగులను గుర్తించారు.బ్యాగులు ఉన్న 16.460 కిలోల గంజాయిని, ఒప్పో మొబైల్ ఫోన్, షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మధుకు ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ సర్కిల్లోని కానాపురం లో సాదిబ్ అనే స్నేహితుడు ఉన్నాడు. ఈ క్రమంలో అతను గంజాయిని ఒడిస్సా నుండి మహారాష్ట్రలోని నాగపూర్ కు తరలిస్తే అధికంగా డబ్బులు సంపాదించవచ్చునని సలహా ఇచ్చాడు. అందుకు అంగీకరించిన మధు ఈనెల 13న ఖమ్మంలోని కానాపురంలో సాదిబ్ ను కలిశాడు. అతను 50 వేల రూపాయలు అందించి రాజమండ్రిలోని గోకవరం వెళ్ళమని, అక్కడ ఒక వ్యక్తి గంజాయి ప్యాకెట్లను అందజేస్తాడని అతడికి 45 వేల రూపాయలు అందజేసి మిగతా 5 వేల రూపాయలు తన వద్ద ఉంచుకోమని చెప్పాడు. చెప్పినట్లుగానే అతను ఈనెల 14న గురువారం రాజమండ్రి కి వెళ్లి సదరు వ్యక్తిని కలుసుకోగా గంజాయి ప్యాకెట్లు ఉన్న రెండు సంచులను మధుకు అందజేశాడు.

తిరిగి ఖమ్మంలోని ఖానాపురం నుండి హైదరాబాద్ మీదుగా మహారా ష్ట్రలోని నాగపూర్ కు వెళ్లేందుకు బయలుదేరగా శుక్రవారం రాత్రి అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాటసింగారం వద్ద మధు కారు డివైడర్ ను ఢీకొట్టింది.

ఈ క్రమంలో నిందితుడు మధును అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరచడం జరిగిందని, రాజమండ్రిలో గంజాయి అందజేసిన వ్యక్తి ఆచూకీ ఇంకా తెలియలేదన్నారు.

కేసు నమోదు చేసుకుని అబ్దుల్లాపూర్ మెట్టు ఇన్స్పెక్టర్ వై అశోక్ రెడ్డి

పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు





**కుత్బుల్లాపూర్ ఆగస్టు 16(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుందిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ (జన్నారం)వాసులు సాల్మన్ రాజ్ ఆద్వర్యంలో 200 మంది బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్బంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతు ందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని హన్మంతన్న తెలియచేసారు.

అనంతరం 60 గజాలు, లక్ష్మీ నగర్ లో ప్లాట్ నెం.46 నుండి ప్లాట్ నెం. 584 వరకు మరియు ఇందిరమ్మ కాలనీ లోని 81 బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు సీసీ రోడ్స్ పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నాలినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి 84 – బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు వాసులు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బంది ఉందని గత నెల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి సదురు అధికారులతో మాట్లాడి మున్సిపాలిటీ ఫండ్స్ ద్వారా బోర్ వెల్స్ ను మంజూరు చేయించి బోర్ వెల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి రెడ్డి బాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, రఫియ బేగమ్, ఎస్సీ సెల్ కన్వీనర్ సల్మాన్ రాజ్, వెంకటేష్, రాజు, బాలరాజు, శ్రీనివాసు, షరీఫ్, నరసింహులు, సుధీర్, గోపాల్ మరియు కాలనీవాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.